# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి : 12 సంచిక : 4 మార్చి 2023 వెల : రూ.5/-




**మీడియా స్వేచ్ఛ కోసం సాగుతున్న పోరు**




## మీడియాపై అధికార అప్రకటిత సమరం




**అధిక పెన్షన్‌కు అర్జీ**





కాకినాడ

రంపచోడవరం





ఏలూరు

కర్నూలు




శ్రీకాకుళం



మీడియా స్వేచ్ఛ కోసం సమరం

ఒంగోలు

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 12 మార్చి 2023 సంచిక: 4**


## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| పత్రికలపై సెన్సార్ కత్తి .............. | 4 |
| పెయిడ్ న్యూస్‌పై ప్రెస్‌కౌన్సిల్ సలహా............ | 5 |
| జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటాలు .............................. | 6 |
| అక్రిడిటేషన్ సమస్యకు త్వరలో పరిష్కారం ......................... | 7 |
| అధిక పెన్షన్‌కు అర్జీ .......................... | 9 |
| మీడియా స్వేచ్ఛపై దాడి సరికాదు ...................... | 10 |
| యుపి అసెంబ్లీలో జర్నలిస్టులపై దాడి ................................ | 11 |
| అధిక పెన్షన్ చెల్లింపు సాధ్యాసాధ్యాలు ............................ | 12 |
| బిబిసిపై దాడులతో ప్రమాదంలో మీడియా స్వేచ్ఛ .................... | 13 |
| ఫెడరేషన్ పునర్నిర్మాణానికి కృషి ....... | 19 |
| జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ....... | 20 |
| పాత్రికేయుల రచనలకు ప్రోత్సాహం ............ | 23 |



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

| | |
|---|---|
| జి.ఆంజనేయులు | ఎస్.వెంకట్రావు |
| వి.నవీన్‌రాజ్ | ఎమ్. శ్రీనివాస్ |
| బి.ఎన్.ప్రసాదరావు | వి.గోపి |
| వి.రామారావు | ఆర్.రామాంజనేయులు |
| బి. ఈశ్వరరావు | కె.వేణుగోపాలరావు |
| టి.మద్దులేటి | వి.భక్తవత్సలం |
| ఒ.శాంతి | ఎస్.మురళీశంకర్ |
| కె.ఎస్.శంకరరావు | జి. శీనుబాబు |
| డి.మధుసూదనరావు | |

**డిజైనర్:**



**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P. Ph:040-27671067

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.



**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494



RNI No. APMUL/2009/37690


# సంఘటిత సమరమే సమాధానం!

ఢిల్లీ, ముంబాయ్‌లలో బిబిసి కార్యాలయాలపై ఆదాయపన్ను శాఖ దాడులు జరిగాయి. గుజరాత్ మారణహోమానికి నాడు ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ బాధ్యుడని బిబిసి రూపొందించిన రెండు ఎపిసోడ్ల డాక్యుమెంటరీ పలు అంశాలను ప్రస్తావించింది. అనంతరమే బిబిసి కార్యాలయాలపై ఐటి దాడులు జరిగాయి. కేవలం సర్వే కోసం మాత్రమే చేశామని చెప్పినప్పటికీ కేంద్రప్రభుత్వ ధోరణి తేటతెల్లమవుతున్నది. ఇది మీడియా స్వేచ్ఛపై జరిగిన దాడిగా దేశంలో ఎడిటర్స్‌గిల్డ్‌తో పాటు జర్నలిస్టు సంఘాలు ఆందోళన సాగించాయి. తెలుగునాట ఈనాడు దినపత్రికలో ఒక రాజకీయ వార్త ప్రచురణ వివాదానికి దారి తీసి అధికారంలో ఉన్న పార్టీ కార్యకర్తలు ఈనాడు పత్రిక ప్రతులను అనేకచోట్ల తగులబెట్టారు. మరోపక్క యాజమాన్యం సవరణ వేసి జరిగిన తప్పుకు ముగ్గురు జర్నలిస్టులను బాధ్యులను చేసి ఉద్యోగాల నుంచి తొలగించింది. ఈ రెండు సంఘటనలు జర్నలిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి, యాజమాన్యాల ధోరణి ఎలా ఉన్నదీ స్పష్టమవుతున్నది. అటు ప్రభుత్వాలు, ఇటు యాజమాన్యాలు జర్నలిస్టులను బాధ్యులను చేసే ప్రయత్నమే చేస్తున్నాయి తప్ప వాస్తవాలను పరిగణనలోకి తీసుకునేందుకు ఎంతమాత్రం సంసిద్ధంగా లేవు. మీడియా కార్పొరేటీకరణ కారణంగా "పెట్టుబడికి కట్టుకథకు పుట్టిన విషపుత్రికలు ఈ పత్రికలు" అని ఏనాడో మహాకవి శ్రీశ్రీ చెప్పిన మాట తలుచుకోవాల్సిన స్థితి ఇది. ఈ స్థితిని అధిగమించేందుకు నేడు దిగ్గజ జర్నలిస్టు ప్రముఖులు లేకపోయినా వృత్తి విలువలను తమకు సాధ్యమైన రీతిలో కాపాడేందుకు జర్నలిస్టుగా ఉన్న ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలి. అటువంటి ప్రయత్నాల ఫలితమే రెండేళ్ల పాటు అక్రమంగా అరెస్టయి నిర్బంధంలో ఉన్న కేరళ జర్నలిస్టు సిద్దిఖి కప్పన్‌కు బెయిలు లభించేందుకు కారణం. అంతమాత్రాన మన ముందున్న సమస్యలు చిన్నవికావు. ఉపాధి కోల్పోవడంతో పాటు యాజమాన్యాలకు డబ్బు సంపాదించి పెట్టకుంటే ప్రాణాలు కూడా కోల్పోవాల్సి వస్తున్నది. తిరుపతి శశిధర్ లాకప్‌డెత్, ప్రకటనల వేటలో ప్రాణాలు కోల్పోయిన తాడేపల్లిగూడెం చెన్నకేశవ, రాజమండ్రి గణపతి, అగ్నికీలలకు ఆహుతైన తాడిపత్రి రాజశేఖర్, ఇసుక మాఫియా చేతుల్లో హత్యకు గురైన చిలకలూరిపేట శంకర్‌ల చావులు మనకళ్ల ముందు కనిపిస్తున్నాయి. విధినిర్వహణలో కరోనా కాటుకు బలైన వారి సంఖ్య కూడా తక్కువేమీ కాదు. ఇవన్నీ పోరుబాట తప్ప మరోమార్గం లేవని స్పష్టం చేస్తున్నాయి. సంఘటితం కావడం, సమైక్యంగా పోరాటాలకు సమాయత్తం కావడం మినహా మనల్ని కాపాడుకునేందుకు, వృత్తి విలువలను రక్షించేందుకు మారోమార్గం లేదు.

# విశ్వసనీయత, విలువల పరిరక్షణ అవసరం

మీడియా విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారింది. వృత్తి విలువలకు విఘాతం కలుగుతున్నదని సమాజంలోని విభిన్న వర్గాలు ఘోషిస్తున్నాయి. జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను పరిరక్షించేందుకు మీడియాలో పనిచేసే సిబ్బంది, జర్నలిస్టులకు తోడుగా మీడియా యాజమాన్యాలు కూడా తోడు నిలవాలి. ఆ ప్రయత్నం మరింత బలిష్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం సంపూర్ణ సహకారం అందించాలి. ఈ ముప్పేట ప్రయత్నానికి మిగిలిన సమాజం మొత్తంగా తోడు నిలుస్తుంది. జర్నలిస్టు విలువలు నిలబెట్టడమంటే వాస్తవ సమాచారాన్ని సమాజానికి చేరవేసే ప్రయత్నమే. దాని ఆధారంగా మిగిలిన వ్యవస్థ మరింత బలపడేందుకు అవకాశం ఉంటుంది.

మన ముందున్న తరంలోని జర్నలిస్టు ఉద్యమ నాయకులు, ఉద్దండ జర్నలిస్టులు అటువంటి ప్రయత్నాలకు నాంది పలకడమే కాకుండా అవి కట్టుదిట్టంగా అమలయ్యేందుకు వీలైన ఏర్పాట్లు చేశారు. జర్నలిస్టు ఉద్యమ పితామహుడు మానికొండ చలపతిరావు ప్రయత్న ఫలితంగానే వర్కింగ్ జర్నలిస్టు చట్టం రూపుదిద్దుకుంది. వేతన సిఫారసుల చట్టం పురుడు పోసుకుంది. జర్నలిస్టులకు తోడుగా నాన్ జర్నలిస్టులు కూడా కలిసి ఉంటేనే ఉత్తమ విలువలు కొనసాగేందుకు అవకాశం ఉంటుందని ఆనాడే వారు గ్రహించారు. కనుకనే వేతన సవరణ చట్టంలో నాన్ జర్నలిస్టులను భాగస్వాములను చేశారు. అది వారి విశాల దృక్పథానికి, ముందుచూపునకు నిదర్శనం. అన్నింటినీ మించి పాలకులను ఒప్పించి ఆ చట్టాలను అమలు చేయించేందుకు వారు చేసిన కృషి ఎంత చెప్పినా తక్కువే. అనంతర కాలంలో వచ్చినవారు వాటిని కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఆ చట్టాలకు మెరుగులు దిద్దడంలో నవలీకృతం కాలేకపోయారు. ఫలితంగానే కార్మిక చట్టాల రద్దుతో పాటు ఈ చట్టాలు కూడా కాలగర్భంలో కలిసిపోతున్నాయి. రేపటి జర్నలిజం రూపురేఖలు ఎలా ఉండాలనే అంశంపై కూడా చర్చలు జరుగుతున్న దాఖలాలు కనిపించడం లేదు.

మీడియా విస్తృతి ఎంతో పెరిగింది. ప్రింట్, బ్రాడ్‌కాస్ట్, డిజిటల్ మీడియాల రాజ్యం నడుస్తున్నది. కార్పొరేట్ కంపెనీలు దాదాపు మొత్తం మీడియాను హస్తగతం చేసుకున్నాయి. వ్యాపార ప్రయోజనాలు మాత్రమే ముఖ్యమయ్యాయి. రాజకీయ అవసరాలు కూడా అందులో భాగమయ్యాయి. స్వాతంత్రోద్యమ స్ఫూర్తి కరిగిపోయి లాభాపేక్షపై దృష్టి పెరిగింది. జర్నలిస్టు వృత్తి మరో ఉద్యోగంగా రూపుదాల్చింది. మీడియాకు ఉపయోగపడేందుకు వీలుగా అధునాతన సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ఈ రంగ అభివృద్ధికి ఎంతగానో మేలు చేకూర్చింది. సమాచారం మరింత వేగంగా, త్వరితంగా ప్రజలకు చేరువయింది. కానీ ఈ రంగంలో పనిచేస్తున్నవారి ఉపాధి అవకాశాలకు యాజమాన్యాలు ఎన్నో అవరోధాలు సృష్టించేందుకు మార్గమయింది. పత్రికారంగంలో ప్రచురణ కేంద్రాలు పెరిగాయి. సిబ్బంది, జర్నలిస్టుల ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లింది. వారు సంఘటితమయ్యేందుకు, హక్కుల కోసం అడిగేందుకు వీల్లేని పరిస్థితులను యాజమాన్యాలు కల్పించాయి. వేతన సవరణ సంఘాల సిఫారసులు బుట్టదాఖలయ్యాయి. వాటిని ఎగవేసేందుకు బినామీ సంస్థలు పుట్టుకొచ్చాయి. కోర్టుల్లో కేసులు యేళ్లతరబడి సాగి తీర్పులు జర్నలిస్టులు, సిబ్బందికి అనుకూలంగా వచ్చినా వాటి అమలుకు నోచుకోలేని స్థితి. అమలు చేయించాల్సిన ప్రభుత్వాలు తమ రాజకీయ అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చాయే తప్ప ఈ రంగంలో పనిచేస్తున్నవారికి తోడ్పడింది నామమాత్రమే. ఆరోగ్యబీమా, ప్రమాదబీమా కల్పన పేరిట యాజమాన్యాల బాధ్యతను తలకెత్తుకున్నాయి. గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల స్థితి చెప్పనలవికాని స్థితికి చేరుకుంది. వార్త ప్రచురితమైన రోజు పనిలో ఉన్నట్టు లేకుంటే అంతే సంగతి. ప్రచురణ కేంద్రాల్లో పనిచేసేవారి పనిగంటలు, ఇతర సదుపాయాల మాట అటుంచి వేతనాలు ప్రతినెలా ఇచ్చే సంస్థలు కొన్నిమాత్రమే.

ఇటువంటి పరిస్థితుల్లో పనిచేసే జర్నలిస్టులు తమ వృత్తికి సంబంధించి యాజమాన్యం చెప్పిన బాకా ఊదాల్సిందే తప్ప వాస్తవాలపై దృష్టి పెట్టరాదు. యాజమాన్యాలు ఎంచుకునే పార్టీకి కొమ్ము కాయాల్సిందే. అందుకు మూల్యం జర్నలిస్టులు మాత్రమే చెల్లించాలి. అవి అపవాదులైనా, దాడులైనా, చివరకు ప్రాణాలు పణంగా

పెట్టాల్సి వచ్చినా బాధ్యత జర్నలిస్టులదే అవుతున్నది. ఈ విపత్కర పరిస్థితుల్లో జర్నలిస్టుల వృత్తి ధర్మాన్ని కాపాడేందుకు సమాజంలోని ప్రజాస్వామ్య పరిరక్షణ చేయాలనుకునే శక్తులన్నీ జర్నలిస్టులకు అండగా నిలబడాలి. వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి జర్నలిస్టు వృత్తి విలువలను కాపాడడంతో పాటు ఈ రంగంలోకి అడుగిడేవారు ప్రజలకు సమాచారాన్ని అందించే గురుతర బాధ్యత నిర్వర్తించేందుకు మనసా, వాచా, కర్మణా సంసిద్ధం కావాలి. ప్రత్యామ్నాయ సమాచార వ్యవస్థ రూపుదాల్చడానికి దోహదపడాలి. ఆ దిశగా సాగించే ప్రయత్నాలకు ప్రభుత్వ సహకారం ఎంతైనా అవసరం. జనబాహుళ్యం తాము కోరుకునే సమాజ రూపకల్పనకు వీలుగా జర్నలిజం రూపుదాల్చితే వృత్తి విలువలతో పాటు సమాజ రూపురేఖలు కూడా పురోగామి దిశగా సాగుతాయి.

# 'పెయిడ్ న్యూస్'పై ప్రెస్ కౌన్సిల్ సలహా

## వార్తాపత్రికలు తప్పుగా అర్థం చేసుకోరాదు

వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల సందర్భంగా 'పెయిడ్ న్యూస్'పై జర్నలిస్టిక్ కండక్ట్-2022 నిబంధనలను అనుసరించాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) మార్చి1ర ప్రింట్ మీడియాకు సూచించింది.

నాయకుల ప్రకటనలను వార్తాపత్రికలు తప్పుగా అర్థం చేసుకోకూడదని లేదా తప్పుగా ఉదహరించరాదని ప్రెస్‌కౌన్సిల్ స్పష్టం చేసింది. ఆ నాయకుడు ప్రస్తావించదలుచుకున్న సమాచారం నిజమైన స్ఫూర్తిని మాత్రమే ప్రతిబింబించాలని కోరింది.

"కుల ప్రాతిపదికన ఓటర్ల పేర్లను, నిర్దిష్ట రాజకీయ పార్టీ అభ్యర్థి మద్దతుదారుల పేర్లను ఎక్కువగా సూచించే వార్తల కాలమ్‌లు, అటువంటి కాలవ్యవధి వార్తలను ప్రదర్శించే విధానం చెల్లింపు వార్తగా నివేదికను నిర్ధారిస్తుంది'' అని పేర్కొంది.

ఇలాంటి సమాచారంతో పోటీ వార్తాపత్రికలో ప్రచురించబడిన రాజకీయ వార్తలు అటువంటి నివేదికలను చెల్లింపు వార్తలని గట్టిగా సూచిస్తున్నాయి. ఎన్నికల రోజుల్లో రెండు వార్తాపత్రికలు ఒకే వార్తను యథాతథంగా ప్రచురించడం ప్రమాదవశాత్తు కాదు, పరిశీలన కోసం అటువంటి వార్తలను ప్రచురించినట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఫలానా పార్టీ/ అభ్యర్థికి అనుకూలంగా వార్తా అంశం/ ఫోటోగ్రాఫ్‌ను ప్రదర్శించే విధానం అలాగే ఫలానా పార్టీకి అనుకూలంగా ఓటు వేయమని విజ్ఞప్తి చేయడం పెయిడ్ న్యూస్‌ని సూచిస్తోందని పేర్కొంది.

ఇంకా నామినేషన్ దాఖలు చేయని అభ్యర్థి ఎన్నికల్లో విజయాన్ని అంచనా వేయడం కూడా పెయిడ్ న్యూస్‌ని సూచిస్తోందని కౌన్సిల్ పేర్కొంది. సినీ తారలు హాజరైనందుకు ప్రచార సభ, ఉత్సాహంతో వచ్చిన వార్తలను పెయిడ్ న్యూస్ అని అనలేమని వివరించింది.

### 'సమతుల్యతను నిర్ధారించండి'

"ఎన్నికల వార్తలను కవర్ చేస్తున్నప్పుడు, వార్తాపత్రికలు అభ్యర్థుల నివేదిక/ ఇంటర్వ్యూలను ప్రచురించడంలో సమతుల్యత పాటించాలని సూచించారు. ఎన్నికల సమయంలో భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షరతులకు లోబడి, అభ్యర్థులు లేదా పార్టీల అవకాశాలను నిజాయితీగా అంచనా వేయడానికి వార్తాపత్రికలకు స్వేచ్ఛ ఉంది. అటువంటి వార్త ప్రచురణ చెల్లింపు వార్తగా పరిగణించబడదు. అటువంటి వార్తలే ప్రచురణకు నోచుకోవాల్సి ఉంది''అని ప్రెస్‌కౌన్సిల్ తెలిపింది.

వార్తాపత్రికలు ఏ రాజకీయ పార్టీ విజయాన్ని అంచనా వేసే వార్తలను ధృవీకరించకుండా ప్రచురించకూడదని కూడా ఆదేశించింది.

"ఎన్నికల సమయంలో పోటీ చేసే అభ్యర్థిని అన్ని సద్గుణాలతో ప్రదర్శించి ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నమే పెయిడ్ న్యూస్. ఒక అభ్యర్థికి ప్రతికూల అంశం అదే సమయంలో ఇతర రాజకీయ పార్టీల అభ్యర్థి సానుకూల అంశాన్ని ఎటువంటి ఆధారం లేకుండా ప్రచురిస్తే ఆ వార్త చెల్లింపు వార్తగానే పరిగణించాలి''అని పేర్కొంది.




# జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటాలు

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. నవీన్ రాజ్ అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ పిఠాపురం నియోజకవర్గ సర్వసభ్య సమావేశం, నూతన కమిటీ ఎన్నిక ఫిబ్రవరి 22న పిఠాపురం పట్టణంలోని స్థానిక సూర్యరాయ గ్రంథాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించి ఫెడరేషన్ పోరాటాలు సాగిస్తున్నదన్నారు. నిబంధనలను సడలించి జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, అన్ని మండల కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులు వారి కుటుంబాలకు ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడుల నివారణకు ప్రభుత్వం నియమించాల్సిన రాష్ట్రస్థాయి హైపవర్ కమిటీ, జిల్లాల్లో ఎస్పి



ఆధ్వర్యంలోని కమిటీలు నాయమించాలన్నారు. ఫెడరేషన్ జిల్లా కోశాధికారి వల్లూరి నానాజీ, వాసంశెట్టి, శ్రీనివాసరావు, ఎం. లక్ష్మణ్, జి.లోవరాజు తదితరులు మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి సమస్యలపై నిరంతరం పోరాటాలు

చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సింహాచలం, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**పిఠాపురం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులుగా సత్య, మణికంఠ**

సమావేశం అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులుగా కె.వి సత్యనారాయణ అలియాస్ సత్య ( ఇమేజ్ న్యూస్, పిఠాపురం), ఐవిఆర్ మణికంఠ ( ప్రజాశక్తి, పిఠాపురం), ,గౌరవ అధ్యక్షులుగా బత్తిన అబ్బాయి ( హెచ్ఎంటీవీ, పిఠాపురం), ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎం. చక్రధర్ ( వార్త, యు. కొత్తపల్లి), రాయుడు శ్రీనివాసరావు( ఎస్ ఎల్ టి, యు. కొత్తపల్లి), ఉపాధ్యక్షులుగా ఆర్.రఘు (10 టివి, పిఠాపురం), కే. నాగ సురేష్( డి5, పిఠాపురం), సహాయక కార్యదర్శులుగా ఎం.వి.రమణ (సాక్షి,యు. కొత్తపల్లి), వి. స్టాలిన్( విజన్ వన్, పిఠాపురం), శ్యాంప్రసాద్(వేగా న్యూస్,పిఠాపురం), సభ్యులుగా మోర్త రవి ( విశాలాంధ్ర, యు. కొత్తపల్లి), చోడిశెట్టి సతీష్( ప్రజాశక్తి,యు. కొత్తపల్లి), అన్న బాబు( రెడ్ వన్, పిఠాపురం) , రాఘవ (గోదావరి, పిఠాపురం), జయబాబు( ఐ న్యూస్, ఎ ి ం . ా ఎ ్ ౧ ం ్ ం ) , రాంబాబు(సూర్య,గొల్లప్రోలు), జోజిబాబు( సూర్య, పిఠాపురం), చిన్న( ఎన్ టైమ్స్,పిఠాపురం), కిరణ్( విశాలాంధ్ర,పిఠాపురం)లు ఎన్నికయ్యారు.


# అక్రిడిటేషన్ సమస్యకు త్వరలో పరిష్కారం

## మంత్రి చెల్లుబోయిన హామీ



రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్ సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస గోపాలకృష్ణను ఫిబ్రవరి 22న విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ కోరగా అందుకాయన సానుకూలంగా స్పందించారు. అక్రిడిటేషన్ల జారీ అంశం పరిశీలిస్తున్నామని ఈ ఏడాది అక్రిడిటేషన్ల జారీలో సరళతరమైన విధానాలు అమలు చేసే ఆలోచన ఉన్నదని ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున దాని గురించి ఇప్పుడు మాట్లాడడం సబబుగా ఉండదని మంత్రి పేర్కొన్నారు. కోడ్ ముగిశాక ఈ అంశమై ప్రధానంగా చర్చించి జర్నలిస్టులకు న్యాయం చేస్తామన్నారు.

# విక్టర్ హ్యూగో



విక్టర్ హ్యూగో ప్రముఖ ఫ్రెంచి రచయిత. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన రాజకీయ నాయకుడు. ఆయన 1802 ఫిబ్రవరి 26న జన్మించారు. ఆయన రచనల్లో "లెస్ మిజరబుల్స్" గొప్ప చారిత్రక నవల. ఈ నవల దృశ్యరూపంగా ప్రపంచంలోనే ఎంతో ప్రఖ్యాతి గాంచింది. ఈ దృశ్యరూపాన్ని 52 దేశాలలో 12 కోట్ల మంది 22 భాషల్లో వీక్షించారు. కానీ హ్యూగో ఎప్పుడూ వీక్షించలేదు. హ్యూగో తండ్రి నెపోలియన్ సైన్యంలో అధికారి. న్యాయవాదిగా శిక్షణ పొందిన హ్యూగో ప్రసిద్ధ రచయిత, హేతువాది. మరణశిక్ష, సామాజిక అన్యాయం, పత్రికా స్వేచ్ఛ, స్వపరిపాలన వంటి సామాజిక అంశాలపై ఆయన పెద్దఎత్తున ప్రచారం చేశారు. రాజరికానికి వ్యతిరేకంగా రిపబ్లికనిజానికి మద్దతిచ్చారు. 20 లక్షల మంది ఆయన అంత్యక్రియలకు హాజరై తమ నివాళులర్పించారు.


FORM IV
(Rule 8)

UNDER THE PRESS AND REGISTRATION OF BOOKS ACT,1867 STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT PERIODICAL WORKING JOURNALIST SAMACHAR SRAVANTHI

1. Place of Publication : Hyderabad
2. Periodicity of its Publication : Monthly
3. Printer's Name : G.Anjaneyulu on behalf of Andhra Pradesh Working Journalists' Federation
   (a) Whether a citizen of India : YES
   (b) if a foreigner, the country of origin :

   Address : 402, Surabhi Sapphire, olconda 'X' Roads, Musheerabad, Hyderabad - 500 020
4. Publisher's Name : G.Anjaneyulu on behalf of Andhra Pradesh Working Journalists' Federation
   (a) Whether a citizen of India : YES
   (b) if a foreigner, the country of origin :

   Address : 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad - 500 020
5. Editor's Name : G.Anjaneyulu

   Nationality : INDIAN
   (a) Whether a citizen of India : YES
   (b) if a foreigner, the country of origin :

   Address : H.No.12-2-831/53,F-201,MIGH59, Venkat Homes, Mehidipatnam, Hyderabad - 500 028
6. Name and Addresses of individuals who own the Newspaper and partners or shareholders holding more than one percent of the total capital: ANDHRA PRADESH WORKING JOURNALISTS' FEDERATION

I, G.Anjaneyulu on behalf of Andhra Pradesh Working Journalsits' Fed eration, here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date: 01-03-2023 Sd/- G.Anjaneyulu

# అధిక పెన్షన్‌కు అర్జీ పెట్టుకోండి

ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు శుభవార్త! ఏళ్ల నిరీక్షణ ఫలించింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్) కింద అధిక పెన్షన్ అందించడానికి ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపిఎఫ్‌వో) గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు దరఖాస్తు చేసుకోవాలంటూ ఫిబ్రవరి 21న మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులతోపాటు 2014 సెప్టెంబరు ఒకటో తేదీ తర్వాత పదవీ విరమణ చేసిన పెన్షనర్లు గరిష్ఠ పరిమితికి మించి తీసుకున్న వేతనంపై అధిక పెన్షన్ పొందడానికి అర్హులని పేర్కొంది. ఇందులో భాగంగా ప్రావిడెంట్ ఫండ్‌లోని మొత్తాన్ని పెన్షన్ నిధికి బదిలీ చేయడానికి అదనంగా అవసరమైతే జమ చేస్తామని హామీ ఇస్తూ తాము పని చేస్తున్న సంస్థ యాజమాన్యంతో కలిసి అర్హులైన ఉద్యోగులు ఉమ్మడిగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. సంబంధిత 'జాయింట్ ఆప్షన్ ఫామ్'లను క్షేత్రస్థాయి ఈపీఎఫ్‌వో కార్యాలయాల్లో అందుబాటులో ఉంచింది. ఈపీఎఫ్‌వో పోర్టల్‌లో, ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించింది. దరఖాస్తులను పరిశీలించిన తర్వాత, ఎవరెవరు అదనంగా ఎంతెంత కట్టాల్సి ఉంటుందనే విషయాన్ని రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ తెలియజేస్తారని, ఉమ్మడి దరఖాస్తును అందజేసి, బకాయిలను చెల్లించిన




**పనిచేసే సంస్థతో కలిసిఉమ్మడి దరఖాస్తు**
**ఈపీఎఫ్‌వో మార్గదర్శకాలు జారీ**
**సుప్రీం తీర్పు అమలు దిశగా అడుగు**

తర్వాత ఈపీఎఫ్‌వో పోర్టల్‌లో తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చని వివరించింది.

గత ఏడాది నవంబరు నాలుగో తేదీన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు తాజా మార్గదర్శకాలను జారీ చేసినట్లు వెల్లడించింది. నిజానికి పెన్షన్ తీసుకోవడానికి సంబంధించిన వేతన పరిమితి గతంలో నెలకు 6,500 రూపాయలు ఉండేది. దానిని 2014 ఆగస్టులో 15 వేల రూపాయలకు ఈపీఎఫ్‌వో పెంచింది. ఈ మేరకు వేతనం నుంచి మినహాయించిన వాటాలో 8.33 శాతం చొప్పున పెన్షన్ ఫండ్‌కు జమ చేసుకోవాలి. ఒకవేళ ఉద్యోగుల వాస్తవ వేతనం పరిమితిని దాటి ఉంటే, ఆ వేతనంపై కూడా 8.33 శాతాన్ని యజమానులతో కలిసి ఈపీఎఫ్‌వోకు జమ చేయాలని సభ్యులను కోరింది. ఈ మేరకు ఎంప్లాయీస్ పెన్షన్ (అమెండ్‌మెంట్) స్కీమ్, 2014లో మార్పులు చేసింది. దీనిపై సుప్రీం కోర్టులో కేసులు నమోదయ్యాయి. వాటిని విచారించిన అత్యున్నత న్యాయస్థానం ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్, 2014కు అనుకూలంగా గత ఏడాది నవంబరులో తీర్పు ఇచ్చింది. 2014 సెప్టెంబరు ఒకటో తేదీకి ఈపీఎస్ సభ్యులుగా ఉన్నవారు అధిక పించను పొందడానికి ఆరు నెలల్లోగా దరఖాస్తు చేసుకోవాలని

నిర్దేశించింది. ఈ గడువు మార్చి మూడో తేదీతో ముగియనుంది. ఈ గడువు ముగియడానికి కేవలం 15 రోజుల ముందే ఈపీఎఫ్వో మార్గదర్శకాలను జారీ చేయడం గమనార్హం. కోర్టు ఆదేశాలను అమలు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం డిసెంబరులో నిర్దేశించిందని, ఈ నేపథ్యంలోనే తాజా మార్గదర్శకాలను జారీ చేసినట్లు ఈపీఎఫ్వో పేర్కొంది. వాస్తవానికి ఈపీఎఫ్వో ఖాతాదారులకు ప్రస్తుతం అతి తక్కువ పెన్షన్ మాత్రమే వస్తోంది. కొంతమందికి వెయ్యి రూపాయలు, ఆలోపు వస్తుంటే అత్యధికులకు గరిష్ఠంగా 5000 రూపాయల వరకూ వస్తోంది.

పెన్షన్ మొత్తాన్ని పెంచాలని ఉద్యోగులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. అయితే నిధుల నిల్వలు తరిగిపోతాయన్న కారణంతో ఈపీఎఫ్వో ఇందుకు ససేమిరా అంటోంది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ఉద్యోగులకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. కేంద్రం కూడా దాన్ని అమలు చేయాలని ఈపీఎఫ్వోకు నిర్దేశించింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ఖాతాదారులకు లబ్ధి కలగనుంది. అలాగే నెలకు 15 వేల రూపాయల వేతనం దాటిన ఉద్యోగులు 1.16 శాతం వాటాను తప్పనిసరిగా చెల్లించాలంటూ ఈపీఎస్ 2014లో చేసిన సవరణను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఫలితంగా, అర్హులైన ఉద్యోగులు ఈపీఎస్కు తమ వాటాగా అధికంగా చెల్లించడానికి, అదనపు పెన్షన్ పొందడానికి మార్గం సుగమం అయింది. అలాగే, ఈపీఎస్ సవరణకు ముందు అధిక పెన్షన్కు ఈపీఎఫ్వో నిరాకరించినవాళ్లు, ఉమ్మడి ఆప్షన్ ఇచ్చినవాళ్లు నెలకు 5000-6500 రూపాయల కంటే అధిక వేతనంపై తమ వాటా చెల్లించిన వారిలో అర్హులు కూడా ఇప్పుడు అధిక పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఈపీఎఫ్వో తెలిపింది. ఎట్టకేలకు శుభవార్త వెలువడిందని, ఈపీఎఫ్వో అధికారులకు, కార్మిక శాఖ మంత్రికి అభినందనలు తెలుపుతున్నానని ఎంప్లాయర్స్ తరపున ఈపీఎఫ్వోలో ట్రస్టీగా ఉన్న కేఈ రఘునాథన్ చెప్పారు. సీనియర్ సిటిజన్ల ముఖాల్లో చిరునవ్వులు పూయించారని కొనియాడారు. అయితే, జాయింట్ డిక్లరేషన్కు ఇచ్చిన గడువుపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. గడువును పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి.

# మీడియా స్వేచ్ఛపై దాడి సరికాదు




ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై డాక్యుమెంటరీ విడుదల చేసిన బిబిసి పై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఐటీ దాడులు చేయించడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) నాయకులు అన్నారు. మీడియా స్వేచ్ఛను కాపాడాలని,కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 23న కడప కలెక్టరేట్ వద్ద మీడియా ప్రతినిధులు ధర్నా నిర్వహించారు. మీడియా స్వేచ్ఛను కాపాడాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మీడియా స్వేచ్ఛను హరించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలకు దిగడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైందని మీడియా హక్కులను హరించాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిఆర్ఒ గంగాధర్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు నారాయణ, నూరిబాబు, రాజు, రాఘవులు, నూరుబాషా, సిద్దయ్య, సి. ఎస్. ప్రసాద్, బాలకృష్ణ, సుదర్శన్, దుర్గాప్రసాద్, రవికుమార్, బ్రహ్మానందరాజు, నాగార్జున, ప్రభాకర్ రెడ్డి, అశోక్ కుమార్, భాస్కర్ రెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



# యుపి అసెంబ్లీలో జర్నలిస్టులపై దాడికి ఎన్ఎజె ఖండన

ఉత్తరప్రదేశ్ విధానసభలో ఫిబ్రవరి 21 సోమవారం జర్నలిస్టులను కొట్టడాన్ని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) తీవ్రంగా ఖండిస్తోంది. అసెంబ్లీ ప్రాంగణంలో సమాజ్‌వాదీ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాలను కవర్ చేయడానికి తెల్లవారుజామున వెళ్లిన రిపోర్టర్లు, కెమెరాపర్సన్‌లపై మార్షల్స్ దాడికి పాల్పడ్డారు.

సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు శివపాల్ యాదవ్ అతని పార్టీ ఎమ్మెల్యేలు దాదాపు వంద మంది చౌదరి చరణ్ సింగ్ విగ్రహం వక్కన నిరసన తెలిపారు, సాధారణంగా ఇటువంటి నిరసనలు జరిగే ప్రాంతం ఇది. సర్వసాధారణంగా ఇక్కడ చోటుచేసుకునే సంఘటనలను ప్రత్యేకించి నిరసనలను మీడియా కవర్ చేస్తుంది.

అసెంబ్లీ మార్షల్స్ సభా ప్రాంగణంలోపల జరిగే సంఘటనలకు మాత్రమే పరిమితం కావాలని ఆదేశాలున్నాయి. సభామందిరం బయట జరిగే సంఘటనల విషయంలో పోలీసులు బాధ్యత వహిస్తారు. అయితే మార్షల్స్ ఆందోళనకారులను, జర్నలిస్టులను కొట్టడానికి భవనం నుంచి బయటకు వచ్చారు. ఒక మార్షల్ నిరసనను భగ్నం చేసేందుకు దాడికి ఆదేశించడాన్ని మనం విడియో దృశ్యాల్లో గమనించవచ్చు. మీడియా ప్రతినిధులపై ఉద్దేశపూర్వకంగా మార్షల్స్ దాడి చేశారనడానికి తగిన వీడియో ఆధారాలు ఉన్నాయి.

యుపి అసెంబ్లీ ప్రాంగణంలోకి జర్నలిస్టుల ప్రవేశాన్ని చాలావరకు పరిమితం చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఇప్పటికే అనేకమంది జర్నలిస్టులు ఫిర్యాదు చేస్తున్నారు. కనుకనే అసెంబ్లీలోకి ప్రవేశించేందుకు ఎక్కువమందికి పాసులను జారీ చేయడం లేదంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఇటీవలకాలంలో మీడియాపై దాడులు వివిధ రకాలుగా చాలా ఎక్కువగా పెరిగిపోయాయి. అధికార యంత్రాంగం పాల్పడుతున్న అక్రమాలను బయటపెట్టే ప్రయత్నం జరిగిన సందర్భాల్లో అక్రమ కేసుల్లో ఇరికించడం, వివిధ ఏజెన్సీల ద్వారా దాడులు చేయించడం, అవసరమనుకుంటే అరెస్టులకు కూడా వెనక్కు తగ్గడం లేదు.

మీడియా ప్రతినిధులపై తాజాగా జరిగిన భౌతికదాడి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ దిగ్భ్రాంతి చెందడమే కాక ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిని తక్షణమే విధుల నుంచి తొలగించి తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అధిక పెన్షన్ చెల్లింపు సాధ్యాసాధ్యాలు

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపిఎఫ్‌వో) జారీ చేసిన ఉత్తర్వులపై పెన్షనర్లతో పాటు కార్మిక సంఘాలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. పెన్షనర్లు, ఉద్యోగులు అధిక పెన్షన్ పొందేందుకు జారీ చేసిన సర్క్యులర్ అమలుకు ఇచ్చిన సమయం మరింతగా పొడిగించాలని కోరుతున్నారు. అధిక పెన్షన్ పొందాలంటే తాము పొదుపు చేసిన మొత్తంతో పాటు యాజమాన్యం వాటా చెల్లించేందుకు సిద్ధంకావాలి. దీనివల్ల ఇరుపక్షాలు ఒక అంగీకారానికి వచ్చేందుకు సమయం పడుతుంది.

వారు తగిన నిర్ణయం తీసుకునఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపిఎఫ్‌వో) సుప్రీంకోర్టు తన నవంబర్ 2022 తీర్పులో అనుమతించిన నాలుగు నెలల వ్యవధి ముగింపులో అధిక పిఎఫ్ పెన్షన్‌పై సర్క్యులర్‌ను జారీ చేసి చేతులు దులుపుకోలేదు. 1995 నాటి ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ (ఈపిఎస్) సభ్యులకు సెప్టెంబర్ 1, 2014 నాటికి సర్వీస్‌లో ఉన్న వారి యజమానులు చట్టబద్ధమైన సీలింగ్‌కు మించి 5,000 (మే వరకు) 6,500 రూపాయలకు మించి (ఆగస్టు 31, 2014 వరకు) పిఎఫ్ విరాళాలు చేసిన వారికి మే 31, 2001 వరకు సమయం ఇచ్చారు. కానీ, ఈపిఎఫ్‌వో దాని స్వంత సమయాన్ని తీసుకుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం న్యాయస్థానం 'విచక్షణ అధికారాలను' ఉపయోగించి, ఈ సభ్యులకు నాలుగు నెలలు మంజూరు చేసింది, దీనిని "మరింత అవకాశం" అని పిలిచారు, ఎందుకంటే 2014 ఈపిఎస్ సవరణలో రెండు అవకాశాలు కల్పించారు. న్యాయస్థానం అందుకు చెప్పిన కారణం ఏమిటంటే, సవరణ చెల్లుబాటుకు సంబంధించి అది అనిశ్చితిని గుర్తించింది (మూడు హైకోర్టులచే రద్దు చేయబడింది).

గరిష్ట వ్యవధిలో ఎంపికను ఉపయోగించుకునే అర్హత కలిగిన ఉద్యోగులకు ఇచ్చిన సమయం సరిపోదు. దురదృష్టవశాత్తు, తాజా సర్క్యులర్ సమగ్రమైనది కాదు. అర్హత ఉన్న ఉద్యోగులు తమ నిర్ణయం తీసుకునేందుకు వీలుగా అదనపు సర్క్యులర్‌లను జారీ చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ మార్చి 3న లేదా కోర్టు గడువుకు ముందు చేయాలి. సభ్యుని వ్యక్తిగత పిఎఫ్ ఖాతాలో, పూల్ చేయబడిన ఫండ్ అయిన పెన్షన్ ఫండ్‌కి డబ్బు బదిలీ చేయడానికి అనుమతించడానికి సభ్యుని సమ్మతి వ్యక్తీకరణలో వారి సుముఖత ఉంటుంది. అటువంటి బదిలీ అంటే జీవితకాల పొదుపులో గణనీయమైన భాగాన్ని తీసివేయడం వలన అటువంటి నిర్ణయం తొందరపడి తీసుకోలేరు.

అంతేకాకుండా, సాధారణ సంస్థల మాదిరిగానే - మినహాయింపు పొందిన సంస్థల ఉద్యోగులకు కూడా సవరించిన పెన్షన్ పథకం వర్తిస్తుందని కోర్టు తీర్పు స్పష్టం చేసినందున, భావి దరఖాస్తుదారుల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితులలో, ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో సమర్పణల వరద అనివార్యం. ఇది పిఎఫ్ అధికారుల సాధారణ పనిభారానికి అంతరాయం కలిగిస్తుంది. కొవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో సర్క్యులర్ కారకాలను కూడా పరిగణనలోకి తీసుకోలేదు. కొంతమంది యజమానులు, తీవ్రమైన నిధుల కొరత ఉన్నా చాలా మంది ఇతరుల మాదిరిగానే చట్టబద్ధమైన సీలింగ్‌కు మించి తమ విరాళాలను అందించినప్పటికీ, చట్టబద్ధమైన సీలింగ్‌కు తమ సహకారాన్ని పరిమితం చేశారు. అటువంటి ఉద్యోగులకు పెన్షన్‌ను ఎలా లెక్కిస్తారనే దానిపై ఈపిఎఫ్‌వో స్పష్టం చేయాలి. కాల వ్యవధిని పొడిగించాలని సూచించడం సరికాదు. అయినప్పటికీ, ఈపిఎఫ్‌వో కోర్టు ఆదేశాలను పాటించవలసి ఉన్నందున, అధిక పిఎఫ్ పెన్షన్‌పై స్పష్టమైన దృష్టాంతాలతో దాని అన్ని మార్గదర్శకాలను జారీ చేయడం వేగవంతం చేయాలి.




# బిబిసిపై దాడులతో ప్రమాదంలో మీడియా స్వేచ్ఛ

బిబిసిపై కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిరసనగా ఫిబ్రవరి 17న విజయవాడ అలంకార్ సెంటరులోని ధర్నా చౌక్‌లో జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగిన ఈ ధర్నాలో జర్నలిస్టులు ప్లకార్డులు, బ్యానర్ చేతబట్టి నినాదాలు చేశారు. నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. 'కాపాడాలి...మీడియా స్వేచ్ఛను, మానుకోవాలి....మీడియాపై కక్షసాధింపును, నిలుపుదల చేయాలి బిబిసిపై దాడులను, కాపాడాలి భావ ప్రకటనా స్వేచ్ఛను'' అని నినదిస్తూ ఆందోళన నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ధర్నా గంటన్నరసేపు సాగింది. ఈకార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకట్రావు మాట్లాడుతూ 2002లో గుజరాత్‌లో జరిగిన మత మారణహోమంపై బ్రిటీష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ (బిబిసి) ఓడాక్యుమెంటరీని రూపొందించి ప్రసారం చేసినందుకుగాను కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పూనుకుందని విమర్శించారు. ఇప్పటికే బిబిసి డాక్యుమెంట్ లింకులను సామాజిక మాధ్యమాల్లో పెట్టడాన్ని

## మీడియాపై అధికార అప్రటిత సమరం

నిషేధించిన కేంద్రం ఇప్పుడు నేరుగా ఆ వార్తా ఛానల్ కార్యాలయాలపైనే దాడులకు దిగిందన్నారు. ఢిల్లీ, ముంబయిల్లోని బిబిసి కార్యాలయాల్లో ఆదాయ పన్ను అధికారులు సెర్చ్/సర్వే పేరుతో దాడులకు దిగడం ద్వారా పత్రికా స్వేచ్ఛను హరిస్తోందన్నారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ విజయవాడ నగర అధ్యక్షులు కె.సాంబశివరావు (కలిమిశ్రీ) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు బ్రహ్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలుగకుండా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఎపిబిజెఎ రాష్ట్ర నాయకులు వీసం శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరితో మీడియా స్వేచ్ఛకు ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కె.గడ్డెన్న, నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ఎజె) కార్యదర్శి ఓ.శాంతిశ్రీ, ఎపిబిజెఎ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అలీమ్, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు జి.వి.రంగారెడ్డి, షేక్ ఖాజావలి, గోరంట్లప్ప, విజయవాడ నగర కార్యదర్శి ఎం.బి.నాథన్, నగర నాయకులు వి.హరినారాయణరాజు, బాషా, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.నరేంద్రకుమార్, వి.యు.ఫణికుమార్, నాయకులు కె.శ్రీనివాస్‌తోపాటు వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వే పేరిట దాడులు దుర్మార్గం



మీడియా సంస్థలపై కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంబించడం, సర్వే పేరుతో దాడులకు పాల్పడటం దుర్మార్గమని ఏలూరులో పలువురు మీడియా ప్రతినిధులు పేర్కొన్నారు. బి బి సి సంస్థపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని ఖండిస్తూ ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉమ్మడి పశ్చిమగోదావరికోఆర్డినేషన్ కమిటీ, ఏలూరు, దెందులూరు ఫెడరేషన్ కమిటీల ఆధ్వర్యంలో ఏలూరులోని కలెక్టరేట్ వద్ద ఫిబ్రవరి 17న పాత్రికేయులు ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్ఓకి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు మాట్లాడుతూ గుజరాత్ లో జరిగిన గోద్రా మారణ హోమంపై బీబీసీ వార్తా సంస్థ డాక్యుమెంటరీ రూపొందిందిస్తున్న కారణం పై అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నేటి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఐటీ సంస్థలను వినియోగించి బీబీసీపై దాడులు చేయించడం సరైన చర్య కాదని తెలిపారు.ఇది దేశంలోని పాత్రికేయులపై జరుగుతున్న దాడిగా అభివర్ణించాల్సిన వస్తుందని పేర్కొన్నారు. మీడియా సంస్థలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పని చేయాలని అలా పనిచేస్తున్న సంస్థలపై ప్రభుత్వాలు ఈ విధమైన కక్షపూరిత చర్యలకు పాల్పడడం సరికాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుఎఫ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు జబీర్, కే సోమశేఖర్, గంగరాజు, ఏలూరు నగర అధ్యక్షులు మీసాల సూర్య శివప్రసాద్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు రుషి రావు, కార్యదర్శి సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---



బిబిసిపై ఐటి దాడులకు నిరసనగా రంపచోడవరం డివిజన్లో వినతి పత్రం ఇస్తున్న జర్నలిస్టులు

# మీడియా పై కక్ష సాధింపు సరికాదు




## కాకినాడ కలెక్టరేట్ వద్ద ఏపీడబ్ల్యూజేఎఫ్ ధర్నా

ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై డాక్యుమెంటరీ విడుదల చేసిన బిబిసి పై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఐటీ దాడులు చేయించడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు వీ. నవీన్ రాజు అన్నారు. మీడియా స్వేచ్ఛను కాపాడాలని,కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17న కాకినాడ కలెక్టరేట్ వద్ద మీడియా ప్రతినిధులు ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు అల్లుమల్లు ఏలియా అధ్యక్షతన జరిగిన ఆందోళన కార్యక్రమంలో మీడియా స్వేచ్ఛను కాపాడాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నవీన్ రాజ్, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్లుమల్లు ఏలీయా, షేక్.సలీంలు మాట్లాడుతూ 2002లో గుజరాత్ మత మారణహోమంలో నాటి గుజరాత్ ముఖ్యమంత్రి, నేటి ప్రధాని నరేంద్ర మోడీ పాత్రను బయట పెట్టినందుకు బిబిసి వార్తా ఛానల్ పై కేంద్రం వేధింపులకు దిగిందన్నారు. ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ఢిల్లీలోని బిబిసి కార్యాలయాలపై ఆదాయపు పన్ను అధికారులు సెర్చ్, సర్వే పేరుతో దాడులకు దిగడం పత్రికా స్వేచ్ఛపై పరోక్షంగా కక్ష సాధింపునకు పాల్పడడమేనన్నారు. ప్రధాని మోడీ నిజ స్వరూపాన్ని బయటపెట్టినందుకు ఇప్పటికే బిబిసి డాక్యుమెంటు లింకులను సామాజిక మాధ్యమాల్లో పెట్టడాన్ని నిషేధించిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు నేరుగా ఆ వార్తా ఛానల్ పైనే దాడులకు దిగిందన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపుతున్న నరేంద్ర మోడీ చర్యలను అందరూ ఖండించాలని వారు పిలుపునిచ్చారు. మీడియా స్వేచ్ఛను హరించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలకు దిగడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైందని మీడియా హక్కులను హరించాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వల్లూరి నానాజీ, వి. గోపీనాథ్, షరీఫ్, ఎం.లక్ష్మణ్ త్రినాథ్, కె.సోనీ, మంగా శివరామకృష్ణ, బాల కుమార్, అసేన్, చిష్టి, మూర్తి, సుబ్బారావు ,మదన్, జి.చిరంజీవి కుమార్, ఆకెళ్ల శ్రీనివాస్, వై. చంటిబాబు, కొండ, వాసంశెట్టి శ్రీనివాస్ సుబ్బారావు, సురేష్‌లు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛను గొంతు నొక్కుతున్న ప్రభుత



2002లో గుజరాత్ మత మారణ హోమంలో నాటి గుజరాత్ ముఖ్యమంత్రి నేటి ప్రధాని నరేంద్ర మోడీ పాత్రను బయట పెట్టినందుకు బిబిసి వార్తా ఛానల్ పై వేధింపులకు దిగిన కేంద్ర ప్రభుత్వ చర్యను ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ దాడులకు నిరసనగా ఫిబ్రవరి 17న కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ కర్నూలు నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్ర మాట్లాడుతూ గుజరాత్ నరమేధంలో నరేంద్ర మోడీ పాత్ర గురించి ఇటీవల బిబిసి ఒక డాక్యుమెంటును ప్రసారం చేసిన నేపథ్యంలో ఢిల్లీలోని బిబిసి కార్యాలయాలపై ఆదాయపు పన్ను అధికారులు సెర్చ్/సర్వే పేరుతో దాడులకు దిగడం పత్రికా స్వేచ్ఛపై పరోక్ష సెన్సార్ షిప్‌కు పాల్పడడమేనని ఎపిడబ్ల్యుజెఎఫ్ భావిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు. దేశంలో తనపై విమర్శలు చేసే మీడియాను అనేక విధాలుగా వేధింపులకు గురిచేస్తున్న ప్రభుత్వం ఇప్పుడు విదేశీ మీడియాపై కూడా దాడులు చేయడం ద్వారా భారత దేశంలోని పరిస్థితులను ప్రపంచానికి చాటి చెబుతున్నదన్నారు. పత్రికా స్వేచ్ఛపై కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న ఈ దాడులను ఎడిటర్స్ గిల్డ్ తో పాటు ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా, కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్, రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్, నేషనల్ ఎలియన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తదితర సంస్థలు ఖండించాయన్నారు. భావ ప్రకటనా

## కర్నూలు కలెక్టర్‌కు వినతి

స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపుతున్న నరేంద్ర మోడీ చర్యలను ఖండిస్తున్నామన్నారు. పత్రికల స్వేచ్ఛను భంగం కలిగించకుండా రాజ్యాంగ హక్కులను కాపాడాలని పత్రికలకు జర్నలిస్టులకు రక్షణ ఇవ్వాలని కోరారు. భారత దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నేటి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా బీబీసీ న్యూస్ చానెల్ పై వేధింపులు నిలిపివేయాలని పత్రికల స్వేచ్ఛను హరించకుండా ఉండాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ కోరుతున్నది. తక్షణమే వేధింపులు నిలిపివేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా జర్నలిస్ట్‌ల సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్త ఉద్యమమం నిర్వహిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావుకు డిమాండ్లతో కూడిన వినతి అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు చంద్రమోహన్, నగర ఉపాధ్యక్షులు విద్య సాగర్, రమేష్ , సహాయ కార్యదర్శి శ్రీరాములు, నాయకులు మునిస్వామి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం ఫెడరేషన్ తోడ్పాటు




పిఠాపురం ఎన్ టైమ్స్ విలేకరి మడికి చిన్న అనారోగ్యం పాలైన విషయం తెలిసిన వెంటనే స్థానిక పిఠాపురం నియోజకవర్గ కమిటీ నాయకులు స్పందించారు. ఆయన గుండెనొప్పి వచ్చిందని ఫోన్ చేసిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా సకాలంలో హాస్పిటల్ కి చేర్చిన పిఠాపురం నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు మణికంఠ, సత్య తిరిగి ఆరోగ్యంగా ఇంటికి చేరేంతవరకు నిరంతరం వెంట ఉండి యోగ క్షేమాలను ప్రత్యక్షంగా పరోక్షంగా తోడ్పడిన ఫెడరేషన్ మిత్రులకు చిన్న కృతజ్ఞతలు తెలియజేశారు.

# మీడియాపై దాడులు సిగ్గుచేటు

ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు కృషి చేస్తున్న మీడియాపై కేంద్ర ప్రభుత్వం ఐటి ద్వారా దాడులు చేయడాన్ని నిరసిస్తూ ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు శ్రీకాకుళం నగరంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద జర్నలిస్టులు ఫిబ్రవరి 17న ఆందోళన చేపట్టారు. సామాజిక చైతన్యం తీసుకురావడంలోనూ, ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణలోనూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన బిబిసి కథనాల పై వివరణ ఇవ్వాల్సిందిపోయి కేంద్రం బిబిసిపై ఐటి దాడులు నిర్వహించడం అన్యాయమని ఏపిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ పేర్కొన్నారు. ఎన్ఏజే జాతీయ కార్యవర్గ సభ్యులు సత్తారు భాస్కరరావు మాట్లాడుతూ మీడియా కథనాలపై స్పందించి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఉన్న కేంద్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా బిబిసి పై ఐటి దాడులు నిర్వహించిందని, ఇంతకంటే సిగ్గుచేటయిన విషయం ఏముందన్నారు. ఇప్పటికైనా మీడియాపై దాడులు మానుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అంబేద్కర్ జంక్షన్ వద్దకేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో ఏపిడబ్ల్యుజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వి.రమణ, జిల్లా కార్యదర్శి గరుకు లక్ష్మణరావు, డోల అప్పన్న, తిత్తి ప్రవీణ్, ప్రకాష్, బొడ్డ కృష్ణ, సింగూరు శ్రీను, రాధాకుమారి, ఎం. వాసు, ఎస్.శ్రీనివాస్, కె.శివశంకర్, రహీమ్, గుణ, బి. వేణు, విజయ్, సత్య తదితరులు పాల్గొన్నారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ నిర్వహించిన ఆందోళనకు ఎస్. జోగినాయుడు, జి.షణ్ముఖరావు సంఘీభావం తెలిపారు.

# ప్రెస్ అకాడమీ చైర్మన్‌కు ఫెడరేషన్ వినతి



ఆంధ్రప్రదేశ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు నంద్యాల పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. నంద్యాలలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడంలో భాగంగా ఆయన విచ్చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నంద్యాల నాయకులు గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, అధ్యక్షులు శివ, ప్రధాన కార్యదర్శి జగన్మోహన్, ఉపాధ్యక్షులు యలనాటి జాషువా, కార్యవర్గ సభ్యులు ఆరంగుల మధు కుమార్, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అనంతరం కొమ్మినేని శ్రీనివాస్ రావుకు నంద్యాల జర్నలిస్టుల సమస్యలు వివరించారు. అనంతరం రాష్ట్రంలో జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్ రావు దృష్టికి తీసుకొచ్చారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీపై విధించిన నిబంధనలను సడలించాలని అదేవిధంగా ప్రతి జర్నలిస్టుకు నివాస గృహాలు నిర్మించాలని, జర్నలిస్ట పిల్లలకు కార్పొరేట్ విద్య ఉచితంగా అందించాలని, చిన్న పెద్ద పత్రికలకు అక్రిడిటేషన్ సదుపాయం కల్పించాలని, అలాగే ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపరిధిలో ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



# కాకినాడ రూరల్ కమిటీ ఏకగ్రీవం

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) కాకినాడ రూరల్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులుగా సీనియర్ జర్నలిస్ట్ దాసరి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు రెడ్డి నాయుడు బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారితోపాటు ఉపాధ్యక్షులుగా పలివెల శ్రీనివాస్(ఇమేజ్ న్యూస్), జాయింట్ సెక్రటరీగా శీలి లక్ష్మణ్ రావు (ప్రజా వార్త), కోశాధికారిగా పాలిక మోహన్ కుమార్ (అభయ్), సభ్యులుగా దొండపాటి సుధీర్ కుమార్ (ఈవేళ), పి.శ్రీనివాస్(సిక్స్ టీవీ), త్రిమూర్తులు(ఈజీ టీవీ), శ్రీనివాస్(ఆంధ్ర పత్రిక)లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కాకినాడ రూరల్ మండలం ఎంపిడిఓ కార్యాలయంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో ఏళ్లుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తున్నదని సంఘ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిస్తూ, సభ్యుల అభిప్రాయాలను, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని వాటిని పరిష్కరించే దిశగా సంఘం పనిచేస్తుందని నవీన్ రాజ్ తెలిపారు. ఈ సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి వల్లూరి నానాజీ, సంఘ నాయకులు త్రినాథ్, ధర్మరాజు, కాకినాడ రూరల్ మండల సీనియర్ జర్నలిస్టు ప్రకాష్, ప్రవీణ్, దైవ, బిందాన సురేష్, భాస్కర్, ప్రసాద్, కుమార్ అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

# ప్రోత్సాహాన్ని పునరుద్దరిస్తాం

## కాకినాడ కలెక్టర్ కృత్తికా శుక్ల హామీ

జర్నలిస్టుల పిల్లలకు ప్రోత్సాహం పథకాన్ని పునరుద్దరిస్తామని కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా హామీ ఇచ్చారు. కాకినాడలో ఫిబ్రవరి 17న జర్నలిస్టల ధర్నా అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు కలెక్టర్‌కు మీడియా స్వేచ్ఛను కాపాడాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానికంగా జర్నలిస్టులు గత కొన్నేళ్లుగా పొందుతున్న నదుపాయాలను వివరించి వాటిని కొనసాగించాలని అభ్యర్థించారు. జర్నలిస్టుల పిల్లలకు ఇంటర్మీడియట్ విద్యను కార్పొరేట్ కళాశాలల్లో ఉచితంగా ప్రోత్సాహం పేరిట అందిచేవారని, తరువాత కాలంలో జర్నలిస్ట్ పిల్లలకు ప్రోత్సాహాన్ని నిలిపివేశారని జిల్లా అధ్యక్షులు ఏలియా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సి ఎస్ ఆర్ నిధులు నుండి జర్నలిస్టుల పిల్లలకు ప్రోత్సాహం పునరుద్దిరస్తానని కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు సమస్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా ఆమె సానుకూలంగా స్పందించారు. అలాగే ప్రైవేటు విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీపై పరిశీలిన చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీనిచ్చారు.

# ఫెడరేషన్ పునర్నిర్మాణానికి కృషి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా కార్యవర్గం, రాష్ట్ర నాయకులు, యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం కాకినాడ యుటిఎఫ్ హోం లో ఫిబ్రవరి 14న జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ రాజ్, రాష్ట్ర కోశాధికారి శ్రీజనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరి ప్రసాద్, జిల్లా అధ్యక్ష కార్యదర్శి, ఇతర సభ్యులు హాజరయ్యారు.

1. ప్రధానంగా ఈ సమావేశంలో యూనియన్ బలోపేతం చేయడంతోపాటు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అందరూ కృషి చేయాలని తీర్మానించారు.

2. అలాగే సభ్యత్వాల నమోదు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని తీర్మానించారు.

3. కాకినాడ జిల్లా, అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజమండ్రి జిల్లా లలో యూనియన్ నియోజకవర్గ కమిటీలు, జిల్లాల మహాసభల నిర్వహణ కోసం కోఆర్డినేషన్ కమిటి లను ఏర్పాటు చేయాలని తీర్మానించడం జరిగింది.

4. అన్ని నియోజకవర్గాల్లో నూతన కమిటీలు ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని, అనంతరం సమావేశమై జిల్లా మహాసభ నిర్వహించాలని తీర్మానించారు. తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి) నుండి ఎవ్వరూ రాకపోవడంతో తర్వాత కమిటీ వేయాలని తీర్మానించారు.

5. కాకినాడ నియోజకవర్గం, కాకినాడ రూరల్ నియోజకవర్గాల మహాసభ ఫిబ్రవరి 19న జరపాలని తీర్మానించారు.

6. కాకినాడ జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా వి నవీన్ రాజ్, ఎ ఏలియా, ఎన్ కె సలీం, ఎన్ కె మున్నీ ( పెద్దాపురం), కె సత్య నారాయణ (పిఠాపురం ), వి. ధర్మరాజు (తుని), బి లోవరాజు (ప్రత్తిపాడు )లను కమిటి నియమించింది.

అంబేద్కర్ కోనసీమ జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ ఎం శ్రీనివాస్ (పి గన్నవరం), హరిప్రసాద్ (అమలాపురం), జె శ్రీనివాస్ (ముమ్మిడివరం), సూర్య ప్రకాశరావు (పి గన్నవరం), శ్రీనివాస్ (మండపేట), సుదర్శన్ రావు(రామచంద్రపురం), కె ఎన్ ఎన్ బాబి (రాజోలు)లతో ఏర్పాటుచేశారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ సిటీ నూతన కమిటీ

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతి నియోజకవర్గంలో నూతన కమిటీలను ఏర్పాటు చేయాలనే రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కాకినాడ సిటీ యుటిఎఫ్ భవన సమావేశ మందిరంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అల్లుమలు ఏలీయా, షేక్ సలీం ఆధ్వర్యంలో కాకినాడ సిటీ నూతన కమిటీ ఏర్పాటయింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ రాజు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రతి జిల్లాలో ఉన్న నియోజకవర్గంలో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని దానిలో భాగంగానే కాకినాడ సిటీ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ఎప్పుడూ ముందుండి పోరాడే ఏకైక సంఘం ఏపీడబ్ల్యుజెఎఫ్ అని, ఫెడరేషన్ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కాకినాడ సిటీ నూతన కమిటీ అధ్యక్షులుగా వాసంశెట్టి శ్రీనివాస్ రావు, సెక్రటరీగా పురైత్రినాథ్, కోశాధికారిగా షేక్ హుసేన్ సభ్యులుగా విజయకుమార్, చంటి, మదన్, సుధీర్ ఎన్నిక కావడం జరిగిందన్నారు.









# జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కార్యాచరణ

## ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రత్తిపాడు కమిటీ ఎన్నిక

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దశల వారీగా పోరాటాలు సాగించేందుకు కార్యాచరణ రూపొందించామని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. నవీన్ రాజ్ అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రత్తిపాడు నియోజకవర్గ సర్వసభ్య సమావేశం, నూతన కమిటీ ఎన్నిక మార్చి 2వ తేదీ అన్నవరం రాఘవేంద్ర రెసిడెన్సీలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు తమ సమస్యలపై మాట్లాడారు. అనంతరం నవీన్ రాజ్ మాట్లాడుతూ జర్నలిస్టులు రాష్ట్ర వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఫెడరేషన్ పోరాటాలు సాగించడమే కాకుండా వాటి పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. ఆవదలో ఉన్న మిత్రులను ఆదుకోవడంలో ముందు ఉంటుందన్నారు.వైద్య, ఆరోగ్య సమస్యలతో పాటు జర్నలిస్టుల విద్యా రంగ సమస్యలు, ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ళు నిర్మించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నిబంధనలను సడలించి అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని, అన్ని మండల కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులు వారి

కుటుంబాలకు ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ జిల్లా కోశాధికారి వల్లూరి నానాజీ, జిల్లా సీనియర్ నాయకులు ఎండీ అధికారి, వానంశెట్టి, శ్రీనివాసరావు, ఎం. లక్ష్మణ్, కె.సత్య, లోవరాజు తదితరులు మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అన్నవరం సర్పంచ్ కుమారరాజు మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం అవసరం ఎంతైనా ఉందన్నారు.సమాజంలో అనేక సామాజిక అంశాలపై పని చేయాలన్నారు. ఫెడరేషన్ నిబద్ధత గల సంఘమన్నారు. నిజమైన సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అందరూ అధ్యయనం చేయడం ద్వారా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని,అందరూ మంచి జర్నలిస్టులుగా రాణించాలని కోరారు. వైస్ ఎంపిపి దారా వెంకటరమణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు జక్కల నాగ సత్యనారాయణ, కట్టు సత్యనారాయణ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఏకగ్రీవం

సమావేశం అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఫెడరేషన్ నియోజకవర్గం నూతన గౌరవ అధ్యక్షులుగా పట్నాయక్ ( ఏలేశ్వరం),కట్ట సత్యనారాయణమూర్తి (మహాటివి, అన్నవరం), ప్రధాన కార్యదర్శిగా డి.బాబ్జి (10టీవీ, ప్రత్తిపాడు), ఉపాధ్యక్షులుగా ఎస్, మాధవ్ (పెన్ పవర్, ఏలేశ్వరం), చంటి (ప్రజాశక్తి, రౌతులపూడి), సహాయ కార్యదర్శులుగా ఆర్. దొరబాబు (శ్రీ చక్ర, శంఖవరం) కే. సత్యనారాయణ (పల్లె జ్యోతి, రౌతులపూడి), కోశాధికారిగా బి. లోవరాజు (విశాలాంధ్ర, ప్రత్తిపాడు), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పడాల బుజ్జి (అన్నవరం 24/7), సభ్యులుగా వై. వెంకట్రావు (మెట్ట జ్యోతి, శంఖవరం), ఎస్. గణేష్ (రౌతులపూడి), ప్రసాద్ (స్వతంత్ర, అన్నవరం), పి. శ్రీనివాస్ (ఆంధ్ర పత్రిక, రౌతులపూడి), బీ.తాతాజీ (పల్లె జ్యోతి, శంఖవరం), ఎన్. రాంబాబు (రౌతులపూడి), ఆర్ .రాము (ప్రజా వేదిక, అన్నవరం), హరి గోపాల్ (ప్రజాశక్తి, అన్నవరం), బాలు ( స్వతంత్ర, ప్రత్తిపాడు), ఆర్.రాజేష్ ( ఎర్రబాట, అన్నవరం) ఎన్నికయ్యారు.





# సమస్యల సాధనకు పోరాటాలే శరణ్యం

## దెందులూరు, ఉంగుటూరు కమిటీలు ఏకగ్రీవం

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( ఏపిడబ్ల్యూజేఎఫ్ ) దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల స్థాయి సమావేశాన్ని స్థానిక కేబికేస్ , ఎస్ఎజి కంప్యూటర్ స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ఏపిడబ్ల్యూజెఎఫ్ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించడం బాధాకరమని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థి యువజన జేఏసీ కో- కన్వీనర్ కాట్రు బాలు మాట్లాడుతూ సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులకు ఎప్పుడు ఏ సహకారం అవసరమైనా ముందుండి సహాయం చేయడానికి తన వంతు కర్తవ్యంగా భావిస్తానని తెలిపారు.



ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ ఐక్యంగా సమస్యలపై పోరాటం చేసి వారి హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**దెందులూరు నియోజకవర్గ నూతన కార్యవర్గం**

అధ్యక్షుడుగా శిలారపు బుషిరావు (మెట్రో టివి ఛానల్ స్టాప్ రిపోర్టర్ ) ఉపాధ్యక్షుడిగా టి.సుమన్ బాబు ( ప్రజాశక్తి రిపోర్టర్ ) కార్యదర్శిగా తోట వెంకట్రావు (వెంకట్) (జర్నలిస్ట్ నిఘా వత్రిక జిల్లా స్టాప్ రిపోర్టర్), సహాయకార్యదర్శిగా జరపాల సీతారాముడు (పెన్ పవర్ ), సహాయ కార్యదర్శిగా సోమేశ్వరరావు ( పెదపాడు మండల ఉదయం ధ్వని రిపోర్టర్ ), కోశాధికారిగా దర్శి సత్యనారాయణ ( మెట్రో టివి ఏలూరు రిపోర్టర్ ), ఆర్గనైజింగ్ సెక్రటరీగా బేతవోలు విజయ్ కుమార్ ( జిల్లాన్యూస్ రిపోర్టర్ ), కమిటీ మెంబర్‌గా జి. మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ఉంగుటూరు నియోజకవర్గ కార్యవర్గం**

ఉంగుటూరు నియోజకవర్గ అధ్యక్షుడుగా నిడమర్తి బాలవెంకటేశ్వరావు, ఉపాధ్యక్షుడిగా ఎంఎన్ వి.సత్యనారాయణ, కార్యదర్శిగా కె. త్రినాధ్ , సహాయ కార్యదర్శిగా గెడ్డం నాగ విగ్నేశ్వర రావు, సహాయకార్యదర్శిగా ఎం జయశంకర్, కోశాధికారిగా ఐ.రవి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గ సభ్యులను సంఘం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల కో ఆర్డినేషన్ కమిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు నేటూరి గోపాలకృష్ణ , సోమశేఖర్, సయ్యద్ జబీఉల్లా (జబీర్ ) పలువురు ఉంగుటూరు, దెందులూరు, ఏలూరు నియోజకవర్గాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్ట్ తమ సొంత కుటుంబ సభ్యులుగా భావించి వారి సమస్యలపై పోరాడే ఏ కైక యూనియన్ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అని జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ గోపాలకృష్ణ అన్నారు. ఏలూరులో జరిగిన దెందులూరు, ఉంగటూరు నియోజకవర్గాల మహాసభలకు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని కనీసం వారికి ఇచ్చే అక్రిడిటేషన్ కూడా ఇవ్వక పోవడంతో నాన అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని చిన్న, పెద్ద తరతమ్యాలు లేకుండా అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు.అదే విధంగా ఇళ్ల స్థలాలు కేటాంచాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులు సమస్యలపై పోరాడాలన్నారు.



కాకినాడ సిటీ కమిటీకి అభినందనలు తెలియజేస్తున్న కన్వీనింగ్ కమిటీ నాయకులు



# జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ ధ్యేయం

జర్నలిస్టుల సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ధ్యేయం అని ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ అన్నారు. ఫెడరేషన్ తెనాలి డివిజన్ అధ్యక్షుడు ఎం. రవికుమార్ అధ్యక్షతన ఫిబ్రవరి 26న తెనాలిలోని స్థానిక దేవి చౌక్ లోని ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక కార్యాలయంలో ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఫెడరేషన్ బాపట్ల జిల్లా నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడుగా వేమూరు మండల సాక్షి విలేఖరి పి. బుల్లియ్యను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు, అక్రిడిటేషన్, హెల్త్ కార్డులు, ఇంటి స్థలాల సమస్యలపై సమావేశంలో చర్చించారు. ఆయా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు టి. రవీంద్రబాబు, జి. ప్రభాకరరావు, బి సురేష్ బాబు, ఎస్ ఎస్ జహీర్, ఎం సుబ్బారావు, కె సాంబశివరావు, సభ్యులు జి ప్రకాశ రావు, సిహెచ్ రవి కిరణ్, వి.డి.భూషణం, ఎం ప్రసాద్, వి. లక్ష్మణరావు, ఎన్ జే సామ్యూల్, డి వెంకటేశ్వరరావు, ప్రేమ్ కుమార్, బి.చందు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.






విశాఖపట్నంలోని ఏపీ ఎన్జీవో భవన్‌లో జరిగిన ఫెడరేషన్ సమావేశ దృశ్యం

# పాత్రికేయుల రచనలకు ప్రోత్సాహం



ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు సమావేశం

పాత్రికేయుల రచనలను ప్రోత్సహిస్తూ వారు రచించిన పుస్తకాలను అందరికి అందుబాటులో వుంచేలా పుస్తకాలను కొనుగోలు చేసి అన్ని జిల్లా , తాలుకా, పౌర గ్రంథాలయాల్లో పాఠకులకు అందుబాటులో ఉంచాలని కోరుతూ రాసిన లేఖను రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావుకు ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు లేఖను అందజేసారు. ఆయన విజయవాడలో అకాడెమీ కార్యాలయానికి విచ్చేసిన శేషగిరిరావుతో చర్చించారు. వివిధ అంశాలపై జర్నలిస్టులు రచనలు చేస్తున్నారని, వృత్తి ప్రమాణాలకు సంబంధించిన అంశాలతో పాటు నడిచే చరిత్రను లిఖించే బాధ్యత నిర్వర్తించే జర్నలిస్టుల రచనలను ప్రోత్సహించాలని కొమ్మినేని కోరారు. అందుకు రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ స్పందిస్తూ గ్రంధాలయ సంస్థ నుంచి కొనుగోలు చేసి పుస్తక రచయితలైన జర్నలిస్టులకు తగిన విధంగా ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు. త్వరలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరగబోయే జర్నలిజం విలువలు- ప్రామాణిక సూత్రాలు, రాష్ట్ర అభివృద్ధిలో మీడియా పాత్ర అంశాల సదస్సులో పాలు పంచుకోవాలని కొమ్మినేని శ్రీనివాసరావు రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావును కోరారు. విజయవాడ ప్రెస్ అకాడమి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గ్రంధాలయ సంస్థ పాలకమండలి సభ్యులు జీను మహేశ్ బాబు పాల్గొన్నారు. ప్రెస్ అకాడమి సెక్రటరీ మామిడి పల్లి బాలగంగాధర్ తిలక్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# విశాఖలో ఉగాది సంబరాలు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్‌లు సంయుక్తంగా మార్చి 19న విశాఖపట్నంలో ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు, నగర అర్బన్ అధ్యక్షులు పి నారాయణలు తెలిపారు. కలెక్టర్ కార్యాలయం లోని ఏపీ ఎన్జీవో భవన్లో. అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యవర్గం తీసుకున్న నిర్ణయాలను శ్రీనుబాబు, నారాయణలు పాత్రికేయులకు వెల్లడించారు. ఆంధ్ర యూనివర్సిటీ అసెంబ్లీ హాల్ లో ఈ యేడాది ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం అల్పాహారంతో కార్యక్రమాలుప్రారంభమవుతాయని. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, కవిసమ్మేళనం, పంచాంగ శ్రవణం పండిత సత్కారం నిర్వహిస్తామన్నారు. హాజరైన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల కోసం. ప్రత్యేక లక్కీ డిప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ఈ ఉగాది సంబరాల్లో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని మీరు కోరారు. సమావేశం లో జాతీయ కార్య వర్గ సభ్యులు జి.శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్, పి ఎస్.ప్రసాద్ రంగధామం, కోశాధికారి బి.సీతా రామమూర్తి బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వర రావు, కార్య వర్గ సభ్యులు ఎం వి రాజశేఖర్, శేషు, గరికిన ఈశ్వర రావు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు విన్నకోట కన్నుమూత

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర శ్రమ శక్తి అవార్డు గ్రహీత విన్నకోట వెంకటేశ్వరరావు (89) ఫిబ్రవరి 19వ తేదీ మరణించారు. ఆయన దాదాపు 30 సంవత్సరాల పాటు ఈనాడులో విలేకరిగా సేవలందించారు. పశ్చిమగోదావరి జిల్లాలో యూనియన్ కార్యకలాపాల్లో చాలా చురుకైన పాత్ర నిర్వర్తించారు. సుదీర్ఘకాలం పాటు యూనియన్ బాధ్యతలు చూశారు. జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్రకౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. వయసులో పెద్దవాడయినప్పటికీ యువకులతో కూడా కలిసిపోయే మనస్తత్వం ఉన్నవాడు. ఈతరం జర్లంస్టులు కూడా ఆయనతో మాట్లాడేందుకు, తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఆయన సలహాలు, సూచనలు తీసుకునేవారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) పశ్చిమగోదావరి జిల్లా కన్వీనింగ్ కమిటీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తోంది. ఆయన కుమారుడు వెంకటరమణ కూడా ఈనాడు విలేకరిగా పనిచేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ రఘు కిషోర్ మృతి



అనంతపురానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ , బహుముఖ ప్రజ్ఞాశాలి వీఆర్ ( వంగీపురం రఘు ) కిషోర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన విశాలాంధ్ర, ఆంధ్రజ్యోతి, వార్త, సాక్షి పత్రికల్లో పనిచేశారు. రెండు రోజులు జలుబు, జ్వరం , దగ్గుబారిన పడి ఈ నెల 15న అకాలమరణం పాలయ్యారు. ఆయన వామపక్ష రాజకీయాలతో ముడిపడినప్పటికీ అనంతర కాలంలో జర్నలిస్టుగా కొనసాగారు. సమాజాన్ని చైతన్యపరిచే అనేక వార్తాకథనాలతో ఎంతో పేరు తెచ్చుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేసేవారు. కిషోర్ జర్నలిస్టుగానే కాకుండా మానవతావాదిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు షఫీ, రామాంజనేయులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



# ఫోటోజర్నలిస్టు రషీద్ మృతి

కడప జిల్లాలో మొట్టమొదటి ఫోటో జర్నలిస్ట్‌గా సేవలందించిన సీనియర్ ఫ్రీలాన్స్ ఫోటో గ్రాఫర్ కమ్ జర్నలిస్టు హాజీ షేక్ అబ్దుల్ రషీద్ (రాయల్ రషీద్) అనారోగ్యంతో ఫిబ్రవరి 21న మరణించారు. కడప నగరంలో సుదీర్ఘకాలం నుంచి పనిచేయడం వల్ల అన్ని వర్గాల ప్రజలతో ఆయనకు మంచి సంబంధాలున్నాయి. రాజకీయ నాయకులు, అధికారులు ఆయన మృతికి సంతాపం తెలియజేశారు. ఆయన మృతి ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్‌రాజు సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యుల పట్ల సానుభూతిని వ్యక్తం చేశారు.



విశాఖపట్నం పర్యటనకు విచ్చేసిన సమాచార శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణను కలిసిన ఫెడరేషన్ నాయకులు



ఏలూరు జిల్లా దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాలకు ఎన్నికైన నాయకులతో జిల్లా కన్వీనింగ్ కమిటీ




కాకినాడ నగర నియోజకవర్గ కమిటీకి నూతనంగా ఎన్నికైన నాయకులు



ఉత్తరప్రదేశ్ శాసనసభ అవరణలో మీడియాపై దాడి జరిగిన దృశ్యం



కాకినాడ జిల్లా
ప్రత్తిపాడు
నియోజకవర్గ
ఫెడరేషన్
సమావేశ
దృశ్యాలు



తెలంగాణ మీతియా అకాడెమీ కార్యాలయంలో జర్నలిస్టుల ఇళ్లస్థలాల విషయమై జరిగిన సమావేశంలో
పాల్గొన్న వివిధ సంఘాల నాయకులతో చైర్మన్ అల్లం నారాయణ